ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
బుధవారం 2 అక్టోబరు 2024
5



పూల జాతరకు వేళాయె..

- నేటి నుంచి తొమ్మిది రోజులపాటు వేడుక
- ఎంగిలిపూలతో మొదలు కానున్న పండుగ
- ఊరూవాడా ఇక సందడే సందడి

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 1: బతుకమ్మ వచ్చేసింది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ వేడుక బుధవారం నుంచి ప్రారంభం కానుంది. తొలి రోజు ఎంగిలిపూలతో మొదలై సద్దుల వరకు మహిళలు తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఆటపాటలతో కొలుస్తారు. పంటలు. పిల్లాజెల్లా, గొడ్డుగోదా బాగుండాలని కోరుకుంటారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి, బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజిస్తారు. ఈ వేడుకలతో ఊరూవాడా సందడి నెలకొననుంది. వీధులన్నీ పాటలతో హోరెత్తనున్నాయి. ఈ సందర్భంగా ఆడపడుచులు పుట్టింటికి చేరుకుంటారు.

ఒక్కో రోజు ఒక్కో పేరుతో....

బతుకమ్మ పండుగ వచ్చిందంటే పల్లె, పట్టణం తేడా లేకుండా పూల పరిమళాలు వెదజల్లుతాయి. గునుగు, తంగేడు, పట్టుకుచ్చులు, బంతి, చామంతి, రుద్రాక్ష, గోరింట.. ఇలా తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఆడిపాడతారు. తొలిరోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ముందురోజు కోసిన పూలను నీళ్లలో వేసి, మర్నాడు అలంకరణకు వాడటం వల్ల దీన్ని అలా పిలుస్తారు. రెండో రోజు అటుకులు, మూడోరోజు ముద్దపప్పు, నాలుగో రోజు నానబెట్టిన బియ్యం, ఐదో రోజు అట్లు, ఆరో రోజు అలిగిన బతుకమ్మ అంటారు. అమ్మవారు అలక పూనిందని నమ్మి ఏడోరోజు బతుకమ్మ ఆడరు. ఎనిమిదో రోజు వెన్నముద్దల, చివరి రోజు సద్దుల బతుకమ్మ అంటారు. చివరి రోజు ఆడబిడ్డలు ఆడిపాడి 'పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా...' అంటూ వీడ్కోలు పలుకుతారు. చెరువులు, కుంటల వద్ద నీళ్లలో నిమజ్జనం చేస్తారు. అనంతరం వాయినం ఇచ్చిపుచ్చుకుంటారు.

తొమ్మిది రోజులూ ప్రత్యేకతే..



బొడ్డెమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు రోజుకో ప్రత్యేకత ఉంటుంది. బతుకమ్మను ఇంటి దేవతగా కొలుస్తాం. బతుకమ్మ పేర్చడంలో ఎవరి నైపుణ్య వారిదే. తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేయడంలో మహిళలు అందరూ నిష్ణాతులు. ప్రతి సంవత్సరం బొడ్డెమ్మతో పాటు బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తాం.

\- దేశిని విజయ

పాటలు పాడేవారు కరువయ్యారు



అప్పట్లో బతుకమ్మ పాటలు పాడేందుకు చాలామంది ముందుకు వచ్చేవారు. మహిళలు స్వయంగా పాడి ఆడుతుంటే.. ఎంతో ముచ్చటగా ఉండేది. ఇప్పుడా అది సంస్కృతి కనుమరుగవుతోంది. ఎవరో పాడిన పాటల ఆడి యో రికార్డులు పెట్టి ఆడాల్సి వస్తోంది. అప్పటి వైభవం మళ్లీ రావాలి. మన సంస్కృతిని మనం కాపాడుకోవాలి

\-శెట్టి మంజుల, వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు

ఆప్యాయతలు పంచుకుంటూ..



బతుకమ్మ పాటల్లో కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి ప్రతిబింబిస్తాయి. ఆడపడుచులు అందరూ ఒకే చోట కలుసుకొని ఆడిపాడుతూ చేసుకొనే వేడుక ఇది. రకరకాల పూలతో గౌరమ్మను కొలుస్తారు... ఆప్యాయతలను పంచుకుంటారు. తెలంగాణ సౌందర్యం, ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ.

\- పోశాల అనిత, వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ

ఆడబిడ్డల పండుగ



బతుకమ్మ ఆడబిడ్డల పండుగ, ఊరంతా సందడిగా ఉంటుంది. తొమ్మిది రోజులపాటు సామూహికంగా, స్నేహపూర్వకంగా చేసుకొనే వేడుక ఇది. తల్లిగారింటికి వెళ్లినప్పుడు ఇంటిల్లిపాది, చిన్ననాటి మిత్రులను కలుసుకొని బతకమ్మను ఆడటం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఈ పండుగ ప్రకృతిని, దేవుడిని పూజించడంతో పాటు చల్లని శీతా కాలం ప్రారంభాన్ని సూచిస్తుంది. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకంగా ఉండటం మా అదృష్టం.

\- బండి అరుణ

ఎప్పటిలాగే పూల కొరత

ములుగు, అక్టోబరు 1 : బతుకమ్మను తంగేడు, గునుగు, బంతి, సీతజడ, కట్ల, గుమ్మడి వంటి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుతారు. ఒకప్పుడు చెలకల్లో, ఊరి పొలిమేరలో పుష్కలంగా లభించే ఈ పూలు క్రమేపీ కనుమరుగువుతున్నాయి. ఈఏడాది కూడా పూలకు కరువొచ్చి పడింది. మారుమూల గ్రామాలకు చెందిన రైతులు బంతి, గునుగు, తంగేడు పూలను సేకరించి జిల్లా, మండల కేంద్రాల్లో అమ్ముతున్నారు. ఖర్చుకు వెనుకాడకుంగా ఆడబిడ్డలను వాటిని కొనుగోలు చేస్తున్నారు.

ముందస్తు బతుకమ్మ

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చి బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు. సనాతన సంప్రదాయమైన బతుకమ్మ విశిష్టతను తెలుపుతూ భవిష్యత్ తరాలకు కానుకగా అందించేందుకు ఈ వేడుకలు దోహదపడుతాయని ఆయా విద్యాసంస్థల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.



ములుగులో పూలను విక్రయిస్తున్న మహిళలు

నియోజకవర్గ అభివృద్ధే
నా ఎజెండా



- నా జీవితం ప్రజా సేవకే అంకితం
- విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- గాంధీనగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- రూ.300కోట్లతో అభివృద్ధికి ప్రతిపాదనలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

తన జీవితం ప్రజా సేవకే అంకితమని, తాను విద్యార్థి దశలో ఉన్నపుడు రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో పనిచేసి.. నాడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడానని, తనకు తానే రాజకీయ గురువునని, సర్పంచ్ పదవి నుంచి ఎమ్మెల్యే పదవి చేపట్టేవరకు, చేపట్టిన తర్వాత కూడా ప్రజల వెంటే ఉన్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. తన చివరి శ్వాస వరకు ప్రజలతోనే ఉండి వారికి సేవ చేస్తానని.. తనకంటూ సొంత ఎజెండాలు లేవని, ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.300కోట్లతో ప్రతిపాదనలు పంపామని, ఇంకా పంపాల్సినవి ఉన్నాయంటున్న ఎమ్మెల్యే గండ్ర మంగళ వారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు.

\- ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

8లో..

నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

మహదేవపూర్, కాటారం మండలాల్లో పలు ప్రారంభోత్సవాలు- 8లో

దుస్తులు కొనేందుకు వచ్చి..

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



ఐరెడ్డి శ్రావణ్‌రెడ్డి (ఫైల్)

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 1: దసరాకు కొత్త దుస్తులు కొనేందుకు వచ్చిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన భూపాలపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఐరెడ్డి శ్రావణ్ రెడ్డి (34) దసరా పండుగకు కొత్త బట్టలు కొనేందుకు ద్విచక్రవాహనంపై భూపాలపల్లికి వచ్చాడు. తిరిగి వెళ్తున్న క్రమంలో కమలాపూర్ సమీపంలో మలుపు వద్ద బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన శ్రావణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు కొద్ది సేపటి క్రితమే బైక్‌పై తాను వేంగా వెళ్తున్న సెల్ఫీ వీడియోను వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నట్టు గుర్తించారు. అతి వేగమే అతడి ప్రాణాలు తీసుకుందని బంధువులు భావిస్తున్నారు. మృతుడికి భార్య సునీత, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



చల్లూరి రంజిత్ (ఫైల్)

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 1: విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి పట్టణ పరిధి ఖాసింపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాసింపల్లికి చెందిన డ్రైవర్ చల్లూరి రంజిత్ (28) తన ఇంటి ముందర ఉన్న బోరు వేయడానికి యత్నించాడు. అది ఆన్ కాకపోవడంతో దాన్ని పరిశీలిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో స్థానికులు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేశారు. అస్వస్థతకు గురైన రంజిత్‌ను వంద పడకల ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌కు తీసుకెళ్లాలని వైద్యులు చెప్పగా అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యలోనే రంజిత్ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణబాబు



భూపాలపల్లిలో స్వచ్ఛత ర్యాలీ

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 1: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని భూపాలపల్లి జిల్లా జడ్జి పి.నారాయణబాబు అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మంగళవారం ర్యాలీ జరిగింది. కోర్టు ఆవరణ నుంచి మొదలై అంబేద్కర్ కూడలి, జయశంకర్ విగ్రహం మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత.. అందరి బాధ్యత

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, అక్టోబరు 1: స్వచ్ఛత అనేది పౌరులందరి బాధ్య అని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మానవ మనుగడకు పచ్చదనం, పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. మండలంలోని చెల్పూరులో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత మహోన్నత కార్యక్రమమని తెలిపారు. గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకర జీవన విధానాన్ని అవలంబించొచ్చని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలన్నారు.

మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలన

చెల్పూరు శివారులో మహిళా గ్రామ సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. యంత్రాలను పరిశీలించి, చిరుధాన్యాలతో చేసిన ఆహారాలను రుచి చూశారు. ప్రస్తుత మార్కెట్‌లో చిరుధాన్యాల తినుబండారాలకు మంచి డిమాండ్ ఉందని, పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేసి వాటిని జిల్లాలోని వసతి గృహాలకు, మహిళా శక్తి క్యాంటీన్లకు సరఫరా చేయాలని అన్నారు. ప్రభుత్వం తరుపున మిల్లెట్ యూనిట్ నిర్వహణకు సహకారం అందిస్తామన్నారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో అవినాశ్, డీపీఎం రవి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు ఉన్నారు.

మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలి

జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి



ములుగులో రవికి స్వాగతం పలుకుతున్న మహిళలు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 1: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఇందుకు జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఆయన చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర మంగళవారం ములుగుకు చేరుకుంది. జేఏసీ జిల్లా అధ్య క్షుడు అంబాల మురళి ఆధ్వర్యంలో మాదిగలు ఘనస్వాగతం పలికారు. రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మాదిగ సంఘమైనా 12 శాతం రిజర్వేషన్ నినాదాన్ని ఎత్తుకోక పోతే మనుగడ సాగించలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, టీఎండీ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, మాదిగ విద్యార్థి జేఏసీ కన్వీనర్ మహేష్ పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల మరమ్మతులకు రూ.25.95 కోట్లు

వెల్లడించిన మంత్రి సీతక్క



ములుగు, అక్టోబరు 1: జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారుల మరమ్మతు కోసం స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.25.95 కోట్ల నిధులను విడుదల చేస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటన విడుదల చేశారు. రోడ్ల మరమ్మతు, పునర్నిర్మాణం కోసం గత నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు. ఈఎన్‌సీ తుది పరిశీలన తర్వాత టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి రోడ్డు పనులు చేపడుతామని సీతక్క స్పష్టం చేశారు.

ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థంగా చేపట్టాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 1: ప్రభుత్వ ప్రాధాన కార్యక్రమాలను సమర్థంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్‌లో కలెక్టర్ టీఎస్.దివాకరతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర వంటి ఐదు రాష్ట్రాల్లో పర్యటించి ఫ్యామిలీ డిజిటల్‌కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు గ్రామపంచాయతీలు, ఒక గ్రామపంచాయతీ, ఒక డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్‌కార్డు అమలు చేయాలన్నారు. అక్టోబరు 3న ఫ్యామిలీ డిజిటల్‌కార్డును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబరు 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్‌లో వచ్చిన సమస్యలపై నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్‌కార్డు అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలుచేసే ప్రతి కార్యక్రమానికి ఈకార్డు కీలకమవుతుందని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్‌కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్‌కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులను కేటాయిస్తామని అన్నారు. డిజిటల్‌కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేయాలని, కార్డు జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టు ద్వారా తెలుసుకుని వాటిని సవరించాలన్నారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్- 2020కి సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీపరమైన నిర్ణయం తీసుకుని మూడునెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తులను డిస్పోస్ చేయకపోవడానికి కారణాలను తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలన్నారు. జీహెచ్ఎంసీ కాకుండా రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు దసరాకంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా కమిటీ ఏర్పాటు చేసుకుని లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. అలాగే ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్నవడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్నవడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడొద్దని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుపవద్దని కలెక్టర్‌కు సూచించారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని, ఈ సమయంలో చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటిపారుదలశాఖ అధికారుల మద్దతు తీసుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్‌డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం మరమ్మతుకు గురైన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు, తదితర భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆవివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయనున్నట్టు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారంగా అందించాలని, అత్యవసర మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపు, తాగునీటి పైపులైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్నవడ్లకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిందని, సన్నధాన్యం, దొడ్డుధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబరు 15నాటికి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టర్ దివాకర, అధికారులు

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15,...
జివిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
... సత్య - కూకట్‌పల్లి 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మెదక్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి · రాయచూర్

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	4.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్	7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి	4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా	10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్	2.00pm
టివోలి - సికింద్రాబాద్	4.35pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్	10.30pm

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739



జగన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న టీజీవోలు

జగన్‌మోహన్‌రావుకు టీజీవోల సన్మానం

హనుమకొండ కలెక్టరేట్, అక్టోబర్ 1: రాష్ట్ర కోఆపరేటివ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నమనేని జగన్‌మోహన్‌రావును హనుమకొండ, వరంగల్ జిల్లాల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీవో) అసోసియేషన్స్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు హనుమకొండ కలెక్టరేట్‌లోని సహకార శాఖ కార్యాలయంలో జగన్‌మోహన్‌రావును కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ఈగ వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు, భూపాలపల్లిలో పనిచేస్తున్న నాగ నారాయణ ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భంగా వారిని కూడా పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఫణికుమార్, నీరజ, కోలా రాజేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, రాజేష్ కుమార్, మహేష్‌కుమార్, అస్నాల శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవిచంద్ర, అజారుద్దిన్ తదితరులు ఉన్నారు.

దసరా వేళ 850 ప్రత్యేక బస్సులు

బాలసముద్రం, అక్టోబరు 1: దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వరంగల్ రీజియన్ పరిధిలో 850 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఆర్టీసీ ఆర్ఎం డి.విజయభాను మంగళవారం తెలిపారు. హనుమకొండ డిపో నుంచి 125, జనగామ 120, వరంగల్ డిపో-1, 125, వరంగల్ డిపో-2, 125, మహబూబాబాద్ 45, నర్సంపేట 119, పరకాల 93, తొర్రూరు 48, భూపాలపల్లి 48 మొత్తం 850 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. మహాలక్ష్మీ పథకంతో మహిళా ప్రయాణీకుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున రవాణాపరంగా ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్‌లో ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. హనుమకొండ నుంచి ఉప్పల్, పరకాల, భూపాలపల్లి, కాళేశ్వరం, మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట వరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

నేనెవరో తెలుసా? నాగురించి తెలుసుకో!

సీఐ సతీష్‌తో నవీన్‌రాజ్ వాగ్వాదం.. మంత్రి సురేఖ పర్యటనలో ఘటన

వరంగల్ క్రైం, అక్టోబరు 1: నెనెవరో తెలుసా..? నువ్వెవరైతే నాకేంటి? నా గురించి తెలుసుకో..' అంటూ కొండా అనుచరుడు నవీన్‌రాజ్ చేసిన వార్నింగ్ ఇది. హనుమకొండ సీఐ సతీష్‌తో నవీన్‌రాజ్ అన్న మాటలకు అంతే ధీటుగా సీఐ సమాధానమిచ్చారు.



సీఐ, నవీన్‌రాజ్ మధ్య వాగ్వాద దృశ్యం

ఈ వాగ్వాదం మంత్రి కొండా సురేఖ పర్యటనలో చోటు చేసుకుంది. అక్కడే ఉన్న ఎస్సై.. ఇద్దరిని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే..

వరంగల్‌లోని ఇస్లామియా జూనియర్ కళాశాలలో మంగళవారం ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి మంత్రి సురేఖ హాజరయ్యారు. ఈ క్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ నాయకుడు నవీన్‌రాజ్ వచ్చారు. ఈ కార్యక్రమానికి బందోబస్తు నిర్వహణకు హనుమకొండ సీఐ సతీష్ వెళ్లారు. మంత్రి సురేఖ సమీపంలో నవీన్‌రాజ్ ఉండగా బందోబస్తులో భాగంగా సీఐ సతీష్ ఆయనను పక్కకు జరిపాడు. నేనెవరో తెలుసా? నన్ను పక్కకు జరుపుతావా..? అని సీఐపై నవీన్‌రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో సీఐ సతీష్ నువ్వు ఎవరైతే నాకేంటి? పక్కకు తప్పుకో.. అంటూనే నేనెవరో నువ్వు తెలుసుకో..? అంటూ సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో ఒకరిని ఒకరు నెట్టుకునే స్థాయిలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పక్కనే ఉన్న ఎస్ఐ ఇద్దరికి సర్దిచెప్పడంతో సద్దుమణిగింది.

లాభాల బంతి



పూజలవేళ రైతన్నకు 'పండుగ' ● తక్కువ విస్తీర్ణంలో, స్వల్ప పెట్టుబడితో పూలసాగు ● వైవిధ్య వ్యవసాయంతో శభాష్ అనిపించుకునంటున్న పటేల్‌గూడెం రైతు



పటేల్‌గూడెంలో సాగు చేసిన బంతిపూల తోట

లింగాలఘణపురం, అక్టోబరు 1: ఏళ్లుగా మూసపద్ధతిలో చేస్తున్న వ్యవసాయం కంటే వినూత్న వ్యవసాయం ఎంతో లాభదాయకం.. ఎకరాల కొద్దీ పంటలను సాగు చేసి లక్షల్లో పెట్టుబడి పెట్టి చీడపీడలతో ఛిద్రమయ్యే రైతుల కంటే వైవిద్యమైన సాగు విధానంతోనే రైతులకు లాభాల పంట పండుతోంది. సీజన్‌కు అనుగుణంగా పంటలను సాగు చేస్తూ లక్షల్లో లాభాలను పొందడంలో లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన పెండ్లి రమేశ్ అనే రైతు ఆదర్శంగా నిలుస్తూ వైవిద్యమైన వ్యవసాయానికి కేరాఫ్‌గా నిలుస్తున్నాడు. అతితక్కువ విస్తీర్ణంలో పూలసాగు చేసి అత్యధికంగా లాభాల పంటను పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

పూల సాగు భళా..

లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన ఓ సాధారణ రైతు పెండ్లి రమేశ్ చదువుకోకపోయిఆ సాగులో భేష్ అనిపించుకుంటున్నాడు. కేవలం 15 గుంటల విస్తీర్ణంలో బంతిపూల సాగు మరో 20 గుంటల్లో లిల్లీపూల సాగు, ఎకరం విస్తీర్ణంలో మల్లెపూల సాగును చేస్తున్నాడు. రమేష్ అందరు రైతుల్లా కాకుండా విభిన్నమైన ఆలోచనా విధానంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ గణేష్ నవరాత్రో త్సవాలు, దేవీశరన్నవరాత్రోత్సవాలు, దీపావళి, కార్తీక మాసం, పెళ్లిళ్ల శుభముహూర్తాలను దృష్టి లో పెట్టుకొని ఏ సీజన్‌కు ఏరకమైన పూలకు మార్కెట్లో డిమాండ్ ఉంటుందో ముందే అంచనావేసి ఆ రకమైన పూల సాగుకు శ్రీకారం చుడు తుంటాడు. ప్రధానంగా పెళ్లిళ్ల సీజన్‌లో జనవరి నుంచి మే వరకు ఐదుమాసాల పాటు మల్లెపూలు, సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు గణేశ్ నవరాత్రోత్సవాలు, దేవీ శరన్నవరాత్రోత్సవాలు, దీపావళి నోములు, కార్తీక మాసోత్స వాల సీజన్‌లో బంతిసాగును చేస్తూ మార్కెట్‌లో అత్యధిక లాభాలను పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



లిల్లీపూల తోట

రోజుకు రూ.3వేల ఆదాయం

రమేశ్ సాగు చేసిన బంతిపూలు, లిల్లీపూల సాగుతో రెండు నెలలుగా రోజుకు రూ. 3వేల ఆదాయాన్ని పొందుతుండటం విశేషం. కేవలం 35గుంటల విస్తీర్ణంలోనే రెండు నెలలుగా రూ.1.80లక్షల ఆదాయాన్ని సాధించి శభాష్ అనిపించుకుంటున్నాడు. ప్రస్తుతం బంతిపూలపై రోజుకు రూ.1500, లిల్లీ పూల సాగుపై రూ.1500 లెక్కన ఆదాయం పొందుతూ అటు దినసరి కూలీలకు ఉపాధిని కల్పిస్తూ, ఇటు తాను కూడా స్వయం ఉపాధి పొందుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకే సవాల్‌గా నిలుస్తుండటం గమనార్హం.

పూలసాగు బాగుంది..

పెండ్లి రమేశ్, రైతు, పటేల్‌గూడెం



మొదట్లో అందరిలాగే వరి, పత్తి పంటలు వేశా. వాటిలో కష్టానికి తగిన ప్రతిఫలం లేదు. లాభాల సంగతి పక్కన పెడితే నష్టాలే ఎక్కువగా వచ్చిన సందర్భాలున్నాయి. దీంతో ప్రత్యేకంగా వ్యవసాయం చేయాలన్న ఆలోచన వచ్చింది. మొదట మల్లె తోట వేశా. లాభాలు బాగానే ఉంటున్నాయి. దీంతో పాటు బంతిపూల సాగు గురించి తెలుసుకుని వెంటనే 15 గుంటల్లో బంతి వేశా. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తున్నాయి. 50 నుంచి 60 రోజుల్లో పంట చేతికి వచ్చింది. ఇప్పటికే 5క్వింటాళ్ల బంతిపూలు కనిష్ఠంగా రూ.6వేల చొప్పున అమ్మి రూ.30వేలు సంపాదించా. మరో నాలుగు సార్లు బంతిపూలు కోతకు వస్తాయి. అదేవిధంగా లిల్లీపూల తోటలో రోజుకు 15కిలోల పూలను రూ.120 లెక్కన రూ.1800 దాకా మార్కెట్‌లో విక్రయిస్తున్నా. పూల సాగులో లాభదాయకంగా ఉండటంతో ఏటా పూలసాగుపై మొగ్గు చూపుతున్నా.

టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 1: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) ఆధ్వర్యంలో విదేశాల్లో ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్‌దేశాలతో పాటు, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రుమేనియా తదితర దేశాల్లో వివిధ ఉద్యోగాల కోసం టామ్‌కామ్ మెయిల్‌కు బయోడేటాను పంపించాల్సిందిగా ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం 9440051285/ 9440048500/ 9701040062/ 9440051452 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

5న జాబ్ మేళా

ములుగురోడ్‌లోని వరంగల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో అక్టోబర్ 5న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సీహెచ్. ఉమారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్, మద్రాసులో డిజిటల్ ప్రాసెస్ అసోసియేట్స్ 100 ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటర్ ఎంపీసీలో 75శాతం మార్కులతో పాసైన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు శనివారం ములుగురోడ్‌లోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నిర్వహించే మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు.



భక్తుల దర్శనార్థం దేవాలయంలో ఉంచిన అయోధ్య రాముడి ధనుస్సు

నగరానికి చేరిన అయోధ్య రాముడి ధనస్సు

2025 నాటికి అయోధ్యలో ప్రతిష్ఠాపన

మట్టెవాడ, అక్టోబరు 1: అయోధ్యకు చెందిన అయోధ్య భాగ్యనగర సీతారామా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయోధ్య కోదండ రాముడి ధనస్సు మంగళవారం వరంగల్ బట్టల బజార్‌లోని శ్రీబాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరింది. భక్తుల దర్శనం కోసం మంగళవారం దేవాలయంలో ధనస్సుని దర్శించుకున్నారు. 13 కిలోల వెండి, కిలో బంగారంతో రూపొందించిన ధనస్సును దేశవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో భక్తుల దర్శనం అనంతరం 2025 మార్చిలో ఆయోధ్య కోదండరామ ప్రతిష్ఠాపన సందర్భంగా ఈ ధనస్సును కోదండరాముడి చేతిలో ప్రతిష్ఠించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎలపాటి రత్నకార్ రెడ్డి, ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, అర్చకులు శ్రీధరచార్యులు పాల్గొన్నారు.

3న జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 1: జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న హనుమకొండలోని డీఎస్ఏ బాక్సింగ్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికపోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోతరాజు రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్, సబ్ జూనియర్స్ బాలబాలికల విభాగాల్లో ఎంపిక పోటీలను నిర్వహిస్తామన్నారు. జూనియర్స్ విభాగంలో 1జనవరి 2008 నుంచి 31 డిసెంబర్ 2009 మధ్యలో జన్మించినవారు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనవచ్చని, అదేవిధంగా సబ్ జూనియర్స్ విభాగంలో 1జనవరి 2010 నుంచి 31డిసెంబర్ 2011 మధ్యలో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జూనియర్స్, సబ్ జూనియర్స్ బాలబాలిక ఈ నెల 5, 6తేదీల్లో హైదరాబాద్ సరూర్ నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ఈ నెల 3న ఉదయం 7గంటలకు డీఎస్ఏ బాక్సింగ్‌హాల్లో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ 9959711609 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.



ఖమ్మం జట్టుపై ఘన విజయం సాధించిన కరీంనగర్ జట్టుతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు

హోరాహోరీగా అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు

ఆదిలాబాద్‌పై నిజామాబాద్, ఖమ్మంపై కరీంనగర్ జట్లు ఘన విజయం

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 1: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ క్రీడా మైదానాల్లో కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న అండర్-19 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్‌లీగ్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

మంగళవారం కోమటిపల్లిలోని ఫోర్ట్ క్లబ్ క్రికెట్ మైదానంలో పూల్ బీలో ఆదిలాబాద్ - నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన పోరులో నిజామబాద్ జిల్లా జట్టు ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆదిలాబాద్ జట్టు నిర్ణీత 50ఓవర్లకు 28.3ఓవర్లను ఎదుర్కొని 93 పరుగులకు ఆలౌట్ అయింది. తదుపరి 94పరుగుల లక్ష్యసాధనలో బారిలోకి దిగిన నిజామాబాద్ జట్టు.. 27. 5ఓవర్లను ఎదుర్కొని 9వికెట్ల నష్టానికి 94పరుగులు చేసి ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. అదేవిధంగా పూల్ బీలోని మరో రెండు జట్లు కరీంనగర్, ఖమ్మం జట్ల మధ్య వరంగల్ నగర శివారులోని మొగిలిచర్ల క్రీడామైదానంలో పోటీలు నిర్వహించగా, కరీంనగర్ జట్టు ఖమ్మం జట్టుపై 6వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కరీంనగర్, ఖమ్మం జట్ల మధ్య జరిగిన పోటీల్లో ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఖమ్మం జట్టు నిర్ణీత 50ఓవర్లను కేవలం 25.4 ఓవర్లు ఎదుర్కొని 99పరు గులకు ఆలౌట్ కాగా, తదుపరి 100పరు గుల సాక్ష్య సాధనలో బారిలోకి దిగిన కరీంనగర్ జట్టు కేవలం 17.1ఓవర్లలో 102 పరుగులు సాధించి 6 వికెట్ల తేడాతో గమ్యాన్ని ముద్దాడి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఖాజా, మాజీ కార్యదర్శి సభ్యులు తోట రాము, మట్టెడ కుమార్, బండారి ప్రభాకర్, రామకృష్ణ, పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారిగా వినయ్‌కృష్ణారెడ్డి

హనుమకొండ టౌన్, అక్టోబరు 1: ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా హెచ్‌యం అండ్ ఎఫ్‌డబ్ల్యూ శాఖ జాయింట్ సెక్రెటరీ, ఐఏఎస్ టి.వినయ్‌కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగాం, మహబూబాబాద్, ములుగు జిల్లాలను సందర్శించి ఆయా జిల్లాల కలెక్టర్లను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పథకాల అమలుపై చొరవ చూపాలని ఉత్తర్వుల్లో సూచించారు.

బీఆర్ఎస్ నాయకులు చెరువులను కబ్జా చేశారు

కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నారు

అక్రమ నిర్మాణాలు చేసి హైడ్రాపై విమర్శలు

పేద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందొద్దు

ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



బాలసముద్రం / కాజీపేట, అక్టోబరు 1: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీలోని బడా నాయకులు చెరువులు, కుంటలను కబ్జా చేశారని, వాటిని కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, వారి మద్దతుదారుల ఆక్రమణలకు అంతులేకుండా పోయిందని చెరువులు, కుంటలు, వాగులు, వంకల బఫర్‌జోన్‌లు, ఫుల్ ట్యాంక్ లెవల్‌ను ఆక్రమించి ఫామ్‌హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు, మాల్స్, రాజభవనాలను మించిన బిల్డింగులు కట్టుకున్నారని ఆరోపించారు. వారు చేసిన కబ్జాల వల్ల చిన్నపాటి వర్షానికే మునిగి హైదరాబాద్ మహా నగరంలో డ్రైయినేజీలు పొంగి పొర్లుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గం అన్ని కోణాల్లో ఆలోచించి భవిష్యత్ తరాలకోసం మంచి నగరాన్ని అందించేందుకే హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పరిరక్షణ, విపత్తుల నిర్వహణ కోసం హైడ్రాను ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి లేక్ సిటీగా పేరుండేదని గొలుసుకట్టు చెరువులు, సాగు, తాగునీరందించేవి ఆ చెరువులను వరద నీటి కాల్వలు, నాలాలు ఆక్రమణలు లేకుండా ప్రభుత్వం హైడ్రా పేరుతో చర్యలు చేపడుతోందని, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు, నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్, స్టేట్‌రిమోట్ సెన్సింగ్, విభాగాలతో అధ్యయనం చేయించి చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చిన తర్వాతే హైడ్రా కూల్చివేతలకు దిగుతోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు తమ ప్రభుత్వం నష్టం చేయదని, తెలిసీతెలియక ఇలాంటి వివాదాస్పద భూములు కొని ఇళ్లు కట్టుకుంటే ప్రభుత్వం వారికి డబుల్‌బెడ్రూమ్ ఇస్తుందని, కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజకీయం కోసం పేదలను రెచ్చగొట్టి భయందోళనలు సృష్టించి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

వర్సిటీలో అక్రమాలపై పంజా

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీలు ● పూర్వ వీసీ తాటికొండ రమేశ్ అక్రమాలపై దృష్టి ● ఫేక్ ప్రాజెక్టులు, పీహెచ్‌డీ సీట్ల అమ్మకాలపై విచారణ

కేయూ క్యాంపస్, అక్టోబరు 1: గత వీసీ తాటికొండ రమేశ్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ బాలకోటి నేతృత్వంలో తనిఖీలు జరిపారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్సిటీని జల్లెడ పట్టారు. సుమారు 20 నుంచి 30 మంది అధికారులు కేయూక్యాంపస్‌లోని రిజిస్ట్రార్ చాంబర్‌లో అడ్డా వేశారు. విద్యార్థి సంఘాల నేతలు, వర్సిటీ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారితోపాటు ఇతర ప్రజాసంఘాల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు విజిలెన్స్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల కాపీలను అధికారులు ముందు పెట్టుకుని ఒక్కొక్కటి క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా 8 అంశాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మాజీ వీసీ తాటికొండ రమేష్ వర్సిటీ నిబంధనల అతిక్రమించి తనకు తానుగా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి, అప్పటి రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు ఆరుగురు ప్రొఫెసర్లకు సీడ్ మనీ పేరుతో ఫేక్ ప్రాజెక్టులు ఇచ్చిన ఉత్తర్వులపై దృష్టిసారించిన విజిలెన్స్ అధికారులు.. ఆయా రికార్డులను పరిశీలించారు. ప్రతీది ప్రత్యేకంగా నోట్ చేసుకుని వర్సిటీ నిబంధనలతో పాటు 'వీళ్ల తీసిన ఆర్డర్‌లో ఏముంది?' అనే అంశంపై చర్చించారు. అయితే నోటిఫికేషన్ లేకుండానే ఫేక్ ప్రాజెక్టులు మంజూరు చేసినట్లుగా విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. మొత్తంగా ఆరుగురు ప్రొఫెసర్లకు సీడ్ మనీ పేరుతో ప్రాజెక్టులు ఇవ్వగా, అప్పటి రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు తన పేరుపై తాను ఆర్డర్‌ను తీసినట్లుగా గుర్తించారు.



ఇన్‌చార్జి రిజిస్ట్రార్ నరసింహచారి, ఇతర అధికారులతో సమావేశమైన అధికారులు

పీహెచ్‌డీ సీట్ల అమ్మకాలు?

కాకతీయ యూనివర్సిటీలో కేటగిరి-1, 2 సీట్ల విభజనలో సరైన మార్గదర్శకాలను అనుసరించకపోవడంతో వివాదం తలెత్తింది. ఇంజనీరింగ్, ఫార్మసీతోపాటు డిమాండ్ కలిగిన కోర్సుల్లో పీహెచ్‌డీ సీట్లను ఇన్‌సర్వీస్ అభ్యర్థులకు కేటాయించారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో కొందరు ప్రొఫెసర్లు మధ్యవర్తిగా వ్యవహరించి సీట్లకు వేలం వేసుకుని అమ్ముకున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విద్యార్థిసంఘాలు నిరసన ఆందోళనలు చేపట్టడం వర్సిటీలో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసిన విషయం విదితమే. ఆయా అంశంపై విజిలెన్స్ అధికారులు కూపీలాగారు. పీహెచ్‌డీ అడ్మిషన్లలో నిబంధనలు ఎలా ఉన్నాయి.. వర్సిటీ అధికారులు ఎలా అడ్మిషన్లు చేపట్టారు.. అనే విషయంపై ఆరా తీశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇన్స్‌పెక్టర్ రాకేశ్, అనిల్, హనక్, విజిలెన్స్ ఆగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, అసిస్టెంట్ జియాలజిస్టు హరిప్రసాద్, గౌతమ్ రెడ్డి, ఫారెస్టు ఆఫీసర్లు పాల్గొన్నా‌రు. వర్సిటీ నుంచి ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, ఏఆర్ డాక్టర్ కోలా శంకర్‌తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ అధికారులకు బిగుస్తున్న ఉచ్చు

కాకతీయ యూనివర్సిటీలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల వరుస దాడులు, సేకరించిన సమాచారాన్ని పోల్చుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్రమైన నివేదికను అందించనున్నారు. ఇప్పటికే వర్సిటీలోని భూములపై సమగ్ర నివేదికను రూపొందించే పనులను రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు అప్పగించారు. వివిధ శాఖల అధికారుల బృందం ప్రత్యేక జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. వర్సిటీ భూముల అక్రమణలు, వర్సిటీ ఉద్యోగుల భూముల్లో ఇళ్ల కట్టుకోవడాన్ని నిర్ధారించారు.

దేవీ శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

● ముస్తాబైన వరంగల్ భద్రకాళి ఆలయం ● 12న తెప్పోత్సవానికి సన్నాహాలు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 1: దేవీశరన్న వరాత్రులకు సర్వం సిద్ధమైంది. వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గురువారం నుంచి 13వతేదీ వరకు శరన్నవరాత్రులు జరగనుండ గా, ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశామని ఆల య ఈవో శేషు భారతి, ప్రధానార్చకుడు భద్ర కాళి శేషు తెలిపారు. మంగళవారం ఆలయ అన్నప్రసాద ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో వారు మాట్లాడారు. గురువా రం నుంచి 13వ తేదీ వరకు దేవీ నవరాత్రులు జరుగుతాయని, 2న అమ్మవారికి పసుపుతో అభిషేకం, హరిద్రదర్శనం, 3న కలశ స్థాపన, 9న మూల నక్షత్రం సరస్వతీపూజ, 10న సద్దుల బతుకమ్మ సందర్భంగా భద్రకాళి దేవి జన్మదినోత్సవం మహారాత్రి అవనం జరుగుతుందని పేర్కొన్నారు. 11న మహానవమియాగ పూర్ణాహుతి, 12న విజయదశమి సందర్భంగా భద్రకాళి అమ్మవారి మహాదర్శనం, భద్రకాళి తటాకంపై హంసవాహనంలో తెప్పోత్సవం ఉంటుందన్నారు. 13న భద్రకాళి భద్రేశ్వరుల శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతీ రోజు భద్రకాళి అమ్మవారికి నిత్య పూజలు, హోమాలు, విశేష పూజలు ఉంటాయని, భక్తులకు మధ్యాహ్నం, రాత్రి భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు పోలీసు శాఖ భద్రతా చర్యలు, శానిటేషన్, సిబ్బంది విధులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



మంత్రి కొండా సురేఖకు ప్రసాదం అందజేస్తున్న ఈవో, ప్రధానార్చకుడు

ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం..

నవరాత్రి ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ ఈవో శేషుభారతి, ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆహ్వానించారు. మంగళవారం హనుమకొండలోని మంత్రి నివాసంలో కలిసిన వారు ఆహ్వా నపత్రికను అందజేశారు. ఈకార్యక్రమాల్లో అధికారులు కూచన హరినాథ్, శ్యాంసుందర్, అర్చకులు పాల్గొన్నారు.



పుట్టపై పడిన సూర్యకిరణాలు

నాగేంద్రుడిపై సూర్యకిరణాలు

గీసుగొండ, అక్టోబరు 1: ఊకల్‌లోని నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలోని పుట్టపై మంగళవారం సూర్యకిరణాలు పడ్డాయి. ఉదయం స్వామివారికి అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్షాచార్యులు అలంకరణ చేస్తుండగా గర్భగుడిలోని నాగేంద్రుడి పడగపై సూర్యకిరణాలు పడి పసిడికాంతులు విరజిమ్మాయి. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించిన భక్తులు తరించారు. ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల్లో తెలియటంతో భక్తులు భారీగా తరలివచ్చి పుట్టలో పాలుపోసి పూజలు, చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మాచినపెల్లి బాబురావు, రాజేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

- నా జీవితం ప్రజా సేవకే అంకితం
- విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- నాకు నేనే రాజకీయ గురువును
- సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజల వెంటే ఉన్నా
- గాంధీనగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- రూ.300కోట్లతో ప్రతిపాదనలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

భూపాలపల్లి, అక్టోబరు 1, (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో పనిచేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడి.. తనకు తానే రాజకీయ గురువుగా ఎదిగి సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగారు గండ్ర సత్యనారాయణరావు. తొలి నుంచి ఇప్పటి వరకు ప్రజల వెంటే ఉన్నానని, ప్రజా సమస్యల పరిష్కార ం, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ప్రధాన ఎజెండాగా తాను పనిచేస్తున్నాని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానంటున్న ఆయన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి : రైతు కుటుంబం నుంచి వచ్చిన మీ ఎదుగుదల ఎలా జరిగింది?

ఎమ్మెల్యే గండ్ర : పూర్తి మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టా. మా స్వగ్రామం భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం. మా తల్లితండ్రి వ్యవసాయం చేస్తూ మాకు చదువు చెప్పించారు. మా బాబాయ్ 1997లో ఉప సర్పంచ్‌గా పని చేశారు. నేను బాల్యం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా. డిగ్రీ వరకు పూర్తి చేశా. ఇంటర్ చదువుతున్న క్రమంలో పీపుల్స్‌వార్ అనుబంధ విద్యార్థి సంఘం రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో పనిచేశా. అప్పుడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయడం, వాటి పరిష్కారం కోసం పనిచేశాను. ఆతర్వాత ఊళ్లోకి వచ్చి రాజకీయాల వైపు మొగ్గుచూపా. మా తల్లిదండ్రులు సమ్మారావు, సుశీలకు మేం నలుగురం. అక్కా, ఇద్దరు అన్నయ్యలు. నేనే చిన్నవాడిని. నాకు ఇద్దరు కూతుర్లు.

ఆంధ్రజ్యోతి: రాజకీయాల్లో మీ ప్రస్థానం ఎలా కొనసాగుతోంది?

ఎమ్మెల్యే గండ్ర: ఇంటర్మీడియట్ వరంగల్‌లోని ఏవీ కాలేజీలో చదువుతున్నప్పుడు అప్పటి నిషేధిత పీపుల్స్‌వార్ అనుబంధ విద్యార్థి సంఘం రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో పనిచేశా. అనంతరం 1988లో సర్పంచ్‌గా, 1995లో జడ్పీటీసీగా గెలిచి ప్రజలకు చేరువయ్యా. ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచుకుని వాటిని ఎప్పటికప్పుడు పరి ష్కారం చేస్తూ వచ్చాను. 2000 సంవత్సరం నుంచి వరంగల్ ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశా. 2009లో డీలిమిటేషన్‌లో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి నిర్ణయించుకున్నా. కానీ నాడు టీఆర్ఎస్, టీడీపీ పొత్తు కారణంగా ఆ అవకాశం టీఆర్ఎస్‌కు దక్కింది. 2014లో బీజేపీ, టీడీపీ పొత్తుపెట్టుకోవడంతో బీజేపీ నుంచి నామినేషన్ వేసి ఓటమి పాలయ్యా. ఆ తర్వాత ఎమ్మెల్యేగా టికెట్ ఇస్తానంటే బీఆర్ఎస్‌లో చేరా. కానీ రాజకీయ పరిణామాలతో 2018లో ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయా. కానీ ప్రజలు నన్ను రెండో స్థానంలో నిలిపారు. అప్పుడే నాకు అర్థమయ్యింది. నాకు ప్రజల అండదండలు ఉన్నాయని. ఈ క్రమంలోనే 2020లో రేవంత్‌రెడ్డి స్వయంగా నన్ను పిలిచి కాంగ్రెస్‌లో చేరాలని, భూపాలపల్లి నుంచి అవకాశం కల్పిస్తానని మాటిచ్చారు. 2023లో పోటీచేసి గెలిచా. ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో కృషి చేస్తున్నా.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గ అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి?

ఎమ్మెల్యే గండ్ర : భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాను. అందులో మొదటి విడతగా రూ.300కోట్లు తెప్పిం చేందుకు ప్రతిపాదనలు పంపాను. ప్రధాన సమ స్యలు విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాను. ఇందులో భాగంగానే గణపురం మండలం గాంధీనగర్‌లో ఉన్నత విద్యా సంస్థల ను తీసుకొచ్చి ఆ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తాను. కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకొస్తా ను. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతాను. ఈ ప్రాం తాన్ని గత పాలకులు కాజేయాలని చూస్తే దానిని ఇపుడు కాపాడి ఎడ్యుకేషన్ హబ్ చేసేందుకు కృషి చేస్తు న్నాను. 150 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ మాడల్‌స్కూల్స్ ఏర్పాటు చేసేం దుకు కృషి చేస్తున్నాను. నియోజకవర్గంలో 185 గ్రామ పంచాయతీలు, 270 గ్రామాలు ఉన్నాయి. వీటిలో సీసీ రోడ్లు మొదలుకుని, డ్రెయినేజీలు ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : గడిచిన తొమ్మిది నెలల్లో ఏమేం పనులు చేశారు? వాటి వివరాలు?

ఎమ్మెల్యే గండ్ర: భూపాలపల్లి నియోజకవర్గంలోని 185 గ్రామపంచాయతీలలో గల 270 గ్రామాలకు సీసీ రోడ్లు, మోడల్ స్కూళ్ల కోసం రూ.100 కోట్లు, ఇండస్ట్రియల్ పార్కు కోసం రూ.3.50కోట్లు ప్రతిపాదనలు పంపాం. 2023 జూలైలో అధిక వర్షాల వల్ల 124 చెరువులు తెగిపోయి మోరంచపల్లి గ్రామస్థులు అతలాకుతలం అయ్యారు. 10వేల ఎకరాలు పంట నష్టం జరిగింది. ఈ క్రమంలో 124 చెరువులకు మరమ్మతులు చేపించడానికి రూ.28కోట్లు మంజూరు చేపించగా పనులు జరుగుతున్నాయి. కొడవటంచ గుడికి రూ.12.15కోట్లు మంజూరు, ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణం కోసం రూ.60కోట్లు, గణపసముద్రంను టూరిజం స్పాట్ చేసేందుకు రూ.7కోట్లు వెచ్చించనున్నాం. బుగులోని జాతర, పాండవుల గుట్ట, కోటగుళ్లు, మైలారం వద్ద సున్నపు గుహలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన జరిగింది. రూ.6.40కోట్లతో గోరికొత్తపల్లి, టేకుమ ట్లలో ప్రభుత్వ కార్యాలయాల కోసం వెచ్చించడం జరిగింది. మహిళా సంఘాల భవనాలకు రూ.2కోట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో మౌళిక సౌకర్యాల కల్పనకు రూ.4కోట్లు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. 15 అంగన్‌వాడీ సెంటర్ల భవనాల మంజూరు, శాయంపేట, మొగుళ్ల పల్లికి ప్రత్యేక అంబులెన్స్‌లు ఇప్పించాను. 100 పడకల ఆస్పత్రిలో 203 పోస్టులు ఇప్పించాం. రూ.1కోటి వెచ్చించి సింగరేణి ఆస్పత్రిలో సీటీ స్కాన్ పెట్టించడం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.50లక్షలు వెచ్చించాం. గణపురం వద్ద కేంద్రీయ విద్యాలయానికి, రామప్ప నుంచి సాగు నీరు అందించడానికి రూ.300కోట్లు ప్రతిపాదనలు పంపించాం. ఇంకా అనేక పనులు చేయించాను.

నోటీసు అంటించిన బిల్ట్ యాజమాన్యం

మంగపేట, అక్టోబరు 1: మండలంలోని కమలాపురం బిల్ట్ కర్మాగారం ప్రధాన గేట్‌పై బిల్ట్ యాజమాన్యం మంగళవారం నోటీస్ అంటించింది. ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులందరికీ కోర్టు తీర్పు ప్రకారం చట్టానికి లోబడి వేతనాలను, గ్రాడ్యూవిటీని చెల్లించామని స్పష్టం చేసింది. కొంతమంది మాజీ కార్మికులు దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని, దీన్ని ఎవరూ నమ్మొద్దని పేర్కొంది. ఇలాంటి చట్టవ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఉద్యోగులకు బదిలీలు సహజం

మంగపేట, అక్టోబరు 1: ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంఈవో పొదెం మేనక అన్నారు. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి బదిలీ అయిన ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య సన్మాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ విధి నిర్వహణలో వెంకటయ్య చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.రజిత, వై. రేణుకాదేవి,ఎం.సంతోష్‌కుమార్, ఎం.లక్ష్మణ్, పి.అనిల్‌కుమార్, జె.రవీంద్రానాయక్, బి.శ్రీనివాస్, ఎం.చిరంజీవి, వందన, వైష్ణవి, ఎ. శ్రీనివాసరాజు, జి.సతీష్, టి.నరేష్ పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులంలో ఇంపాక్ట్ ప్రోగ్రాం

కాటారం, అక్టోబరు 1: మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయం లో మంగళవారం ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. నేటి నుంచి 12రోజులు దసరా సెలవులు ఉన్నందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ లాల్, ఉపాధ్యాయ బృందం గురుకులంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న తీరును అభినందించారు. సెలవుల్లోనూ విద్యార్థులు కట్టుతప్పకుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ రాజేందర్, మాధవి, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు వెంకటయ్య, బలరాం, చారి, రామకృష్ణ, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా శంకర్

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 1: మండలంలోని లక్ష్మీదేవిపేట గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా గట్టు శంకర్‌గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం లక్ష్మీదేవిపేటలో నల్లగుంట, బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాల గౌడకులస్థులు సమావేశమై శంకర్‌గౌడ్‌ను రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మేరుగు మల్లయ్య, డైరెక్టర్లుగా బుర్ర సదానందం, బుర్ర అశోక్, వీరగాని రమేష్, మామిండ్ల సంపత్, పెరుమాండ్ల విక్రమ్, కొండ శంకర్, జనగాం రవి, కారుపోతుల చిన్నరాజు, కొండ తిరుపతి, కాసగాని ఓదెలు, చిర్ర హరీష్, గణేష్ ఎన్నికయ్యారు. నాయకులు గట్టు కుమారస్వామి, చిన్న రాజయ్య, చిర్ర వీరయ్య, రాజు, రాపర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

మహదేవపూర్, అక్టోబరు 1: మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం పర్యటించనున్నారు. మహిళాశక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభం చేయనున్నారు. అధికారులతో సమావేశమై మండలం లోని పలు సమస్యలపై చర్చించనున్నట్లు సమాచారం.

- కాటారం: మండలంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం పర్యటించనున్నారు. జాతీయ రహదారి పక్కన కొత్తపల్లి సమీపంలో ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా స్వశక్తి మహిళ పద్మ ఏర్పాటు చేసుకున్న మహిళాశక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు.

అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహా విష్కరణ చేయ నున్నారు. మంత్రి పర్యటనలో కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు పాల్గొనాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా విభాగం అధ్యక్షురాలు జాడి మహేశ్వరి కోరారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

తాడ్వాయి, అక్టోబరు 1: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ఈసందర్భంగా ఆయన మండ లంలోని 12ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 7నుంచి 10వతరగతి విద్యార్థులకు మంగళవారం జనరల్ నాలెడ్జ్ బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సెలవులు ఉన్న విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని అన్నారు. దసరా సెలవులు ముగిసిన తర్వాత జనరల్ నాలెడ్జ్‌పై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30మంది విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని పటిష్ఠం చేయాలి

సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ మొగిలి

చిట్యాల, అక్టోబరు 1: బీజేపీని మరింత పటిష్ఠం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి కోరారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీపై విశ్వాసంతో ప్రజలందరూ బీజేపీ వైపు ఆసక్తి చూపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా కార్యకర్తలు చొరవచూపాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపొందేలా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్, గజనాల రవీందర్, మైదం శ్రీకాంత్, ప్రభాకర్, చింతల రాజేందర్, చెన్నవేణి సంపత్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలి'

వెంకటాపురం(నూగూరు), అక్టోబరు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలని మాలల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో మాలల ఐక్యవేదిక సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల మధ్య చిచ్చుపెడుతున్న ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు ఒకసారి ఆలోచించాలని, క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్లను ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సమావేశంలో నాయకులు సాధనపల్లి చిట్టిబాబు, గోగులమూడి హరికృష్ణ, కాల్వ సుందర్‌రావు, క్రిస్టియన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

రేగొండ, అక్టోబరు 1: బైకును కారు ఢీకొనడంతో ఒకరు గాయపడిన సంఘటన మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జూకల్‌కు చెందిన పూర్ణచందర్ ద్విచక్రవాహనంపై పరకాల వైపు వెళ్తుండగా పరకాల వైపు నుంచి భూపాలపల్లి వైపు వస్తున్న కారు ఢీకొంది. దీంతో పూర్ణచందర్‌కి గాయాలయ్యాయి. స్థానికులు అతడిని పరకాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడికి ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారు.

'సంఘమిత్ర'లో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో సంఘమిత్ర కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 1: భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధి నులు బతుకమ్మలను తయారుచేసి ఆడిపాడారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ మాట్లాడుతూ అనుబంధాలను కలుపుతూ సంప్రదాయాలను నేర్పించే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో జరగ్గా అధ్యాపకులు మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, నరేష్, ప్రవీణ్, రాజశేఖర్, రవీందర్, రాజు, భూపాల్‌రెడ్డి, మమత, అనూష, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏలో బతుకమ్మ వేడుకలు

ఏటూరునాగారం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పీవో చిత్రా మిశ్రా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

మంగపేట, అక్టోబరు 1: కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని యువజ కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. మండలంలోని కమలాపురం, మంగపేట, బోరునర్సాపురం, మల్లూరు, కొత్తమల్లూరు, చుంచుపల్లి, పాలాయిగూడెం, వాడగూడెం, రాజుపేట, రమణక్కపేట, బ్రాహ్మణపల్లి, దోమేడ, నిమ్మగూడెం తదితర గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. కార్యకర్తలను కలిసి వారి బాగోగులు తెలుసుకున్నారు. చుంచుపల్లి పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మద్దెల పాపారావు స్వగ్రామమైన నిమ్మగూడెం వెళ్లి ఆయన కుటుం బాన్ని పరామర్శించారు. పాపారావు కుటుంబాన్ని మంత్రి సీతక్క అన్నివిధాలా ఆదుకుంటారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి, సహకార సంఘం డైరెక్టర్ కోడం బాలకృష్ణ, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుంట్ల నరేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మత్తినేని ఆదినారాయణ, నాయకులు కె. రమేష్, పి.సంతోష్, కె. అబ్బయ్య తదితరులు ఉన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ధనసరి సూర్య

పస్రాలో సీపీఎం ధర్నా

గోవిందరావుపేట, అక్టోబరు 1: మండలంలోని పస్రాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు గ్రామపంచాయతీ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి మాట్లాడారు. గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, బతుకమ్మ పండుగ సందర్భంగా అన్ని వీధుల్లో లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలోని చాలామంది మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాల బారిన పడుతున్నారని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యసేవలందించాలన్నారు. ఎర్రకుంట వద్ద పాడైన బోరుకు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీలో అధికారికి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, జిట్టబోయిన రమేష్, యానాల ధర్మారెడ్డి, మొగిలి, శ్రీను, లక్ష్మీనారాయణ, శ్రీరామోజు సువర్ణ, పాయం శారద, మంచాల కవిత, ముత్తమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ఆకట్టుకున్న బతుకమ్మలు

కాటారం, అక్టోబరు 1: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతూ సందడి చేశారు. దీంతో పాఠశాల మైదానం పూల వనంగా మారింది. దేవరాంపల్లి, చింతకాని, ధన్వాడ జడ్పీహెచ్ఎస్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహిం చారు. కరస్పాండెంట్లు కరుణాకర్‌రావు, కార్తీక్‌రావు, హెచ్ఎంలు కృషిత, శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే, ప్రకృతిని ఆరాధించే, పూలను దేవతగా కొలిచే రంగుల పండుగ బతుకమ్మ అన్నారు. ఈ సందర్భంగా అందంగా బతకమ్మలను పేర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, టీచర్లు

'మేడిగడ్డ'లోకి 2.12లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 1: కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. మంగళవారం బ్యారేజీలోకి 2.12 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85 గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద 3.40 మీటర్ల ఎత్తులో ప్రవాహం కొనసాగుతోంది.

ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 1: ములుగు పట్టణంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ మంగళవారం కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగులో నిరుపేదలు 30ఏళ్లనుంచి అద్దె ఇళ్లలో నివసిస్తున్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేదలు ఝాన్సీ, మున్నీసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 1: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది హాజరు, ఓపీ, స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసి మందుల స్టోర్‌రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రిషిత, చందన, ఫార్మసిస్టు రాజమణి, స్టాఫ్‌నర్సు మున్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలి

ఏటూరునాగారం, అక్టోబరు 1: మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీటి సరఫరాకు కృషి చేయాలని మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మేకల సతీష్ అన్నారు. తెలంగాణ స్వచ్ఛదనం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల గ్రామ పంచినీటి సహాయకులకు సింగిల్ ఫేజ్, త్రీఫేజ్ మోటార్లు, ప్యానల్ బోర్డ్‌తో పాటు ఎలక్ట్రిక్ పరికరాల మరమ్మతులు, నిర్వాహణపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 5 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ సత్యనారాయణరెడ్డి, ఈఈ సి.హెచ్. సుభాష్, కన్నాయిగూడెం ఏఈ ఎం.నరసింహాచారి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల సహాయకులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడలకు విద్యార్థుల ఎంపిక



శివాజీ



వినయ్

మొగుళ్లపల్లి, అక్టోబరు 1: ఇటీవల కరీంనగర్ జిల్లాలోని కురిక్యాలలో రాష్ట్రస్థాయిలో జరిగిన షూటింగ్‌బాల్ సబ్ జూనియర్ బాలబాలికల క్రీడా పోటీల్లో మొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు శివాజీ, వినయ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ పాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ గుండెల్లి రాజయ్య తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్ర మంలో వారు విద్యార్థులను అభినందించారు. నవంబరు 2న బీహార్‌లోని గయా లో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో తెలంగాణ జట్టు తరఫున ఈ విద్యార్థులు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఉపా ధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కల్యాణి, అనిల్‌కుమార్, రాజు, కుమా రస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ, విజయభాస్కర్, చందర్, స్పందన ఉన్నారు.

రామాలయ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్



ఏటూరునాగారం, అక్టోబరు 1: మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా అలువాల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దన్నపునేని కిరణ్, చెన్న రాంబాబు, కత్తెర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గడ్డం వినయ్, కోశాధికారిగా తాడూరి దీనబంధవ స్వామి, ప్రచార కార్యదర్శులుగా పెండ్యాల సంతోష్, సహాయ ప్రచార కార్యదర్శిగా సిసింద్ర, సంస్కృతి కార్యదర్శులుగా బాల్య ప్రసాద్, బాలజీబ్రహ్మం, ఇర్సవడ్ల భిక్షపతి ఎన్నికయ్యారు.

టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా వీరన్న



గణపురం, అక్టోబరు 1: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) మండల అధ్యక్షుడిగా గోస్కుల వీరన్న నియమితులయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల టీఎస్ యూటీఎఫ్ సమావేశం జరుగగా జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్ అతిథులుగా హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వీరన్న, ప్రధాన కార్యదర్శిగా పరికి రమేష్, ఉపాధ్యక్షుడిగా రమేష్, మహిళా ఉపాధ్యాక్షురాలిగా సరిత, కోశాధికారి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామయ్య, సునీత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, సాంబయ్య, రాజు, దేవేందర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కార్యదర్శులతో మండల అధికారుల సమీక్ష

కాటారం, అర్టోబరు 1: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జీపీ కార్యదర్శులతో ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, ఏపీవో వెంకన్న మంగళవారం ప్రత్యేక సమావేశమయ్యారు. గాంధీ జయంతి వేడుకలు, ప్రత్యేక గ్రామసభల నిర్వాహణ, సద్దుల బతుకమ్మ, నిమజ్జన వేడుకలు, ఈజీఎస్ యాక్షన్ ప్లాన్, స్వచ్ఛతా హీ సేవా ఉత్సవాల ముగింపుపై సమీక్షించారు. ఈ-పంచాయత్ పారామీటర్స్‌ను అందుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు సమీర్‌ఖాన్, ఉమాదేవి, శంకర్, నాగరాజు, శ్రీనివాస్, రాకేష్, రాజశేఖర్, సురేష్, సాయి, గంగాధరన్, సాయికృష్ణ, శివకుమార్, కృష్ణవేణి, సునీత, ప్రసన్న, జ్యోత్స్న, నవ్యశ్రీ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

వ్యాధులపై అవగాహన కల్పించాలి

వాజేడు, అక్టోబరు 1: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఆశా కార్యకర్తలతో నెలవారీ సమీక్షను వైద్యాధికారి మధుకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దోమ తెరల వినియోగంపై సూచనలు చేయాలని సూచించారు. చంటి పిల్లలను ఒంటరిగా బయటకు పంపొద్దని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ వైద్యశాలలకు తీసుకురావాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ జ్ఞానస, హెచ్ఎస్‌లు కోటిరెడ్డి, వెంకటరమణ, హెచ్‌ఏలు శేఖర్, చిన్నవెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు సత్యనాగవేణి, ఛాయదేవి, లలిత కుమారి, కన్యాకుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.